




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ








సంపుటి - 04 సంచిక - 261 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 21 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-


# సాహసిస్తేనే గొప్ప జీవితం



2 లో..

## - సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అక్షర విజేత,

జీవితంలో గొప్ప పనులు చేయాలంటే సాహసోపేత నిర్ణయాలు తీసుకోవాలని, లేనిపక్షంలో లక్ష్యాలను సాధించలేమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. మంచి నాయకుడిగా ఎదగాలంటే ధైర్యం, త్యాగం కీలకమైన అంశాలన్నారు. ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ నిర్వహించిన నాయకత్వ సదస్సు

# రైలు ఢీకొని

# 180 మూగజీవాల మృతి

- 170 గొర్రెలు, 10మేకలు మృతి
- సుమారు రూ.15 లక్షల నష్టం
- ఆదుకోవాలని కోరుతున్నా రైతు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ టి రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం రాత్రి మూగజీవాలపై రైలు దూసుకెల్లడంతో 180 నోరులేని జీవాలు మృత్యువాత పడ్డాయి వర్షం పడటంతో గొర్రెల కాపరులు నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా పక్కనే ఉన్నా రైల్వే పట్టాలపై జీవాలు వచ్చి చేరుకున్నాయి గుర్తు తెలియని రైలు ఢీకొని శీర్ష గ్రామానికి చెందిన జడ భీమయ్య రైతుకు చెందిన 170 గొర్రెలు, 10 మేకలు మృతి చెందాయి. ఉదయం ఆ యజమాని లేచి చూసే సరికి రైల్వే పట్టాలపై చెల్లా చెదురుగా పడి ఉన్న గొర్రెలను చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్వంత మయ్యారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు

### గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు పకడ్బందీగా

# ఏర్పాటు చేయాలి

## - సిఎస్ శాంతి కుమారి



2 లో..

### ముత్యాలమ్మ టెంపుల్ ఘటనపై పోలీసుల ప్రకటన..

హైదరాబాద్ అక్షర విజేత, ముత్యాలమ్మ టెంపుల్ ఘటనపై పోలీసులు ప్రకటన చేశారు. దాదాపు 3,000 మంది ముత్యాలమ్మ టెంపుల్ వద్ద కు వచ్చారని




2 లో..

### పొంచి ఉన్న

# తుఫాను ముప్పు..


## - తెలంగాణలో కొనసాగనున్న వానలు..!



2 లో..

హైదరాబాద్ అక్షర విజేత,

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది.పశ్చిమ

## పొంచి ఉన్న
# తుఫాను ముప్పు..

మధ్య బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.

## గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు పకడ్బందీగా
# ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ అక్షర విజేత,

తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుండి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు.గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబం ధిత ఉన్నంత అధికారులతో సమీక్షించారు. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రా ఫ్,అలీ,తోపాటు..రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి.టీజీపీఎస్సీ చైర్మన్ మహేం దర్ రెడ్డి,మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడం తో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు.

## ముత్యాలమ్మ టెంపుల్
## ఘటనపై పోలీసుల ప్రకటన..

హైదరాబాద్ అక్షర విజేత,

అనుమతి లేకుండా ర్యాలీ తీసేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు పోలీసులు. పక్కనే ఉన్న ప్రార్థన మందిరం మీదికి దూసుకెళ్లి ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. రాళ్లు ..బాటిల్స్ తో దాడికి దిగారు.. ధ్వంసం చేసే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. మోబ్ ను కంట్రోల్ చేసేందుకు ప్రయత్నాలు చేసామని విధ్వంసకారుల దాడుల్లో 15 మంది పోలీసులతో పాటు చాలామంది గాయపడ్డారని వివరించారు. కొన్ని ఆస్తులు కూడా ధ్వంసం చేశారు. ముత్యాలమ్మ టెంపుల్ లో జరిగిన ఘటనపై ఇప్పటికే రెండుసార్లు ప్రకటన చేశామన్నారు. దేవాలయంలో జరిగిన సంఘటన సంబంధించి ఇప్పటికే ఒకరిని అరెస్టు చేసామని ఘటన జరిగినప్పుడు స్థానికులు చేసిన దాడిలో నిందితులు తీవ్రం గా గాయపడ్డారని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని.. కొంతమంది ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని ప్రజలకు సూచనలు చేశారు.

# సాహసిస్తేనే గొప్ప జీవితం






2024 లో పాల్గొన్న ముఖ్య మంత్రి లీడర్ షిప్ ఇన్ న్యూ ఇండియా అంశంపై ప్రసంగించారు. హైదరబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా నిలబెట్టడంలో అందరి సహకా రం కావాలని ఆయన సదస్సులో కోరారు. దేశం లోని నగరాలతో కాకుండా, న్యూయార్క్, ప్యారిస్, టోక్యో , సియోల్ వంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఐఎస్బీ విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లు అని, తెలంగాణను ట్రిలియన్ ఎకానమీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యసాధనలో సహకరించాలని, వెళ్లే ప్రతి చోట తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని సూచించారు.రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్ నగరాన్ని దేశానికి ఒక రోల్ మాడల్ గా, గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దాలన్నదే తమ ఆలోచన అని ముఖ్యమంత్రి చెప్పారు.

## రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ
# యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి





అక్షర విజేత షాబాద్

రైతు భరోసా వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేవెళ్ల, షాబాద్ మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా... ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.కేసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన ఎట్లుండే ఒక్కసారి ఆలోచించండి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్. రాష్ట్రంగా తీర్చిదిద్ది రైతులకు కష్టమే లేకుండా రైతు లకు ఎలాంటి కష్టం లేకుండా సహాయం అందించేవారు.తెలంగాణ రాష్ట్రంలో వచ్చింది రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్లో ఏం చేస్తున్నారు అశోక్ నగర్ లో నిరుద్యోగులు మంచిగా ఫ్యాన్ కింద కూర్చుంటూ ఇంటికాడ కరెంట్ లేక కష్టాలు పడుతున్నారు ఆఖరికి తెలంగాణ రాష్ట్ర మొత్తం ఈ 10 నెలల కాంగ్రెస్ పార్టీ పరిపాల తెలంగాణ రాష్ట్రమంతా ఆగమైందని చెప్తున్నారు ఈరోజు దేశంలోనే రైతులకి ప్రతి పంటకు రైతుబంధు ఇస్తుండే కేసీఆర్ వర్షం పడగానే మన అకౌంట్లో పైసలు పడుతుండే.. రైతు బీమా పథకం కూడా ఆరోజు మనకు వస్తుంటే ఈరోజు రుణమాఫీ కతం పెట్టిండు రైతుబంధు పెట్టిండు ఆఖరికి రైతులు రుణమాఫీ 5000 ఈయనకే దిక్కులేదు నువ్వు చెప్పిన రైతుబంధు రుణమాఫీ ఒక్క రూపాయి కూడ జమగాలేదు.

## సిఎం రేవంత్ రెడ్డి పై అసత్య
# ఆరోపణలు చేయడం మానుకోవాలి

### -వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం

అక్షరవిజేత,వర్ధన్నపేట :

10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలను ఇవ్వకుండా మోసం చేశారని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలలో అన్ని వర్గాలను కేసీఆర్ మోసం చేశారని ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. నిరుద్యోగులు కష్టపడి చదివితే కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకులు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులను నట్టేట ముంచి నాశనం చేశారని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వంలోకి మరోసారి రావాలని ఉద్దేశంతో అందరి ఫోన్లు ట్యాపింగ్ చేసి నీచమైన రాజకీయానికి పాల్పడ్డాడని అన్నారు. త్వరలోనే పేపర్ లీకులు ఫోన్ ట్యాపింగ్ లో బిఆర్ఎస్ బడా నేతలు జైలుకు వెళ్లడం ఖాయం అని అన్నారు 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని లక్షల కోట్లకు పైగా దోచుకు తిన్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అని అన్నారు. మీలాగా అబద్ధాలు చెప్పి అధికారంలోకి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందని అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. బిఆర్ఎస్ అబద్ధపు మాటలు నమ్మవద్దు అని అన్నారు.10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన10 నెలలలో చేస్తే ఓర్వలేని ప్రతిపక్ష నేతలు సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడం తగదు అని అన్నారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ నినాదాలతో హోరెత్తిన గట్టు మండలం

### - రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి





**అక్షర విజేత గట్టు:**
జోగులాంబ గద్వాల నియోజకవర్గ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు గట్టు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పై పెద్ద ఎత్తున నిరసనను తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు పోలీసుల తీరుపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జయసింహా రెడ్డి టిఆర్ఎస్ వెంకటేష్ తిమ్మప్ప గౌడ్ ఎస్.రాము రాజు నాయుడు బాసు గోపాల్ కొళాయి భాస్కర్ వీరేష్ బాసు బోజ్జయ్య నాయుడు సామెల్ రోల్లి కృష్ణ రవిఎస్ ఆంజనేయులు తెలుగు రమేష్ గౌళ్ళ నర్సింహా ఆంజనేయులు చాకలి గురుస్వామి తాయప్ప రాజు మధు నల్లగట్టు రాముడు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారునికి దక్కిన గౌరవం

### - విద్యా కమిషన్ సభ్యుడుగా డాక్టర్ వెంకటేష్

### - సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్ హర్షం

**అక్షర విజేత చారకొండ**
చారకొండ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చారకొండ వెంకటేష్ ను తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో విద్యా కమిషనర్ సభ్యులుగా నియామకం చేయడం హర్షణీయమని చారకొండ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి ఉస్మానియా యూనివర్సిటీ చదువుకుంటూ ఉన్నత చదువులు చదివి



అంచెలు అంచెలుగా ఎదిగి తెలంగాణ సాధన కోసం అనేక ఉద్యమాలు చేశారని,కాంగ్రెస్ పార్టీలో రాజకీయ విశ్లేషకులుగా,వక్త గా గుర్తింపు పొందిన వ్యక్తిగా గుర్తు చేశారు.పేద విద్యార్థుల కష్టాలు తెలిసిన చారకొండ వెంకటేష్ కు విద్యాశాఖలోనే సముచితస్థానం కల్పించడంసంతోషకరమన్నారు.విద్యా వ్యవస్థను న్యాయం చేసే విధంగా కృషి చేస్తారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి విద్య కమిషన్ సభ్యుడిగా నియామకం చేయడం ఉద్యమకారునికి దక్కిన గౌరవం అని అన్నారు.ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి నూతన ఉన్నత విద్యాలయాలు నెలకొల్పడానికిఅవకాశంఉంటుందన్నారు.విద్యావంతుడు చారకొండ వెంకటేష్ కు విద్యా శాఖలో విద్యా కమిషన్ సభ్యుడిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి,అచ్చంపేటశాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్కొండ కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**అక్షర విజేత మోర్తాడ్ :**
బాల్కొండ మండల కేంద్రానికి చెందిన మారంపల్లి అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం జరిగింది. ఈ విషయం బాల్కొండ మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ అతి నిరుపేద కుటుంబమని వారి కుటుంబ దుస్థితిని రైతు రాష్ట్రసహకార సంఘం యూనియన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి వెంటనే స్పందించి మారంపల్లి అశోక్ కుమారుడు 5,000 రూపాయల ఆర్థిక సాయం బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేయించారు. ఆర్థిక సాయం అందజేసినందుకు బాధిత కుటుంబాల తరఫున బాల్కొండ మండల, మానాల మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాల్కొండ పట్టణ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు జావిద్, ప్రవీణ్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్, ఇమ్రాన్ ఖాన్, సంతోష్ గౌడ్, బండి మల్లేష్, హరికృష్ణ, నవీన్ కుమార్, తేజ, బిట్టు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్1 జీవో నెంబర్ 29 రద్దు చేయాలి

### - డి.ఎస్.పి తాలూకా ఇంచార్జ్ రమేష్ డిమాండ్

**అక్షరవిజేత,చారకొండ:**
గ్రూప్ 1 అభ్యర్థుల పోరాటానికి ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని,ధర్మ సమాజ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ వంకేశ్వరం రమేష్ పత్రిక ప్రకటన తెలిపారు. ఆదివారం చారకొండ పత్రిక ప్రకటనలు తెలుపుతూ ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు గ్రూప్ 1 పరీక్షల జీవో నెంబర్ 29 ప్రభుత్వం వెంటనే రద్దు చేసి,పరీక్షలు రాస్తున్న విద్యార్థుల అభ్యంతరాల డిమాండ్ల మేరకు ధర్మసమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు




తెలుపుతు,విద్యార్థుల సమస్యలు పరిష్కరించిన తర్వాతనే గ్రూప్ 1 ఎగ్జామ్స్ నిర్వహించాలని ధర్మ సమాజ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు



**అక్షర విజేత నారాయణపేట /ధన్వాడ**
ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 2005-06 సంవత్సరం పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని ధన్వాడ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా వారికి విద్య బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు పాల్గొని వారికి తమ సందేశాన్ని అందజేశారు ఉపాధ్యాయులు రాజేంద్ర కుమార్ (ఎమ్ ఈ ఓ), జ్యోతి, శేఖర్ రెడ్డి, బస్ లింగప్ప, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, పార్వతమ్మ, నర్సింలు తో పాటు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు

## బాధితకుటుంబానికి 20 వేలు ఆర్థిక సాయం

### - మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



**అక్షరవిజేత,చారకొండ:**
గోకారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పంజుగుల లక్ష్మమ్మ కుటుంబానికి చంద్రాయన్ పల్లి మాజీ ఎంపిటిసి గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి 10 వేలు,చారకొండ బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగడాల ఆంజనేయులు 10 వేలు,బాధిత కుటుంబ సభ్యులకు మొత్తం 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కుటుంబానికి అండగా ఉంటామని,పిల్లల భవిష్యతూ దృష్టిలో ఉంచుకొని పార్టీ పరంగా సహకరిస్తామని వారికి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో గ్రామస్తులు భాస్కరాచారి,తిరుపతయ్య సాయి,అనిల్,కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ పార్టీ నిరసన



**అక్షర విజేత నారాయణపేట /మరికల్**
మరికల్ మండల కేంద్రంలో రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు

## రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం గద్దె దిగాలి..

### - రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాలించే హక్కు లేదు



**అక్షర విజేత,బచ్చన్నపేట :**
మండల కేంద్రంలోని చౌరస్తాలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వంపై బోడిగం చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులకు రైతు భరోసా ఎగనామం పెట్టి రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలించే హక్కు లేదని మండల పార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి అన్నారు.ప్రభుత్వంలోని మంత్రులు ఒకరు ఒక్కో విధమైన ప్రకటన చేస్తూ రైతులను అయోమయానికి గురి చేశారని పేర్కొన్నారు. కల్లబొల్లి వాగ్దానాలతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, 500 రూపాయలకే గ్యాస్ ఏది ఇవ్వలేదంటూ ధ్వజం ఎత్తారు. రైతులను అన్ని విధాలుగా మోసం చేసిన ఈ ప్రభుత్వానికి పాలించే హక్కు లేదని కావున గద్దె దిగాలని లేదంటే రైతులతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మద్దికుంట రాధ, దూడల కనకయ్య,బోడిగాం గోవర్ధన్ రెడ్డి,బావండ్ల కృష్ణంరాజు,ఫెరోజ్, గంధ మల్ల నరేందర్, హరి ప్రసాద్,కొండి వెంకటరెడ్డి,వడ్డేపల్లి మల్లారెడ్డి, బోదాసు శ్రీను, ముసిని రాజు,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ మండలంలో బాధిత కుటుంబానికి ఎల్. ఓ. సి. అందజేత

అక్షర విజేత మోర్తాడ్ :



బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ముచ్కూర్ ఎం.నాగరాజు అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. అతి నిరుపేద కుటుంబం కావడంతో వైద్య సహాయం కొరకు ఎం. నాగరాజు బాధిత కుటుంబ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని మొరపెట్టుకున్నారు. దీంతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, ముత్తుకూరు గ్రామానికి చెందిన ఎం. నాగరాజు చికిత్స నిమిత్తం భీంగల్ మండల, ముచ్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా రెండు లక్షల 50 వేల బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులుఅందజేయడం జరిగింది.సకాలంలో స్పందించి కష్ట కాలంలో ఆదుకున్న బాల్కొండనియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులుముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల, ముచ్కూర్ గ్రామకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు గ్రామస్తులు పాటించాలి



అక్షర విజేత మోర్తాడ్

బాల్కొండ నియోజకవర్గం పోచంపాడు గ్రామ శివారులో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు కు చెందిన స్పీల్ వే ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేసి గోదావరి నదిలోకి గురువారం రోజు 12 గంటల ప్రాంతంలో నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్సారెస్పీ కార్యనిర్వాహక ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ అధికారి ఎం చక్రపాణి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎస్పి కార్య నిర్వాహక ఇంజనీరింగ్ అధికారి ఎం.చక్రపాణి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం 100% నిండుగా నీటి విలువతో ఉందని, ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటి ప్రవాహం వల్ల గోదావరి నదిలోకి నీటిని గోదావరి నదిలోకి విడుదల చేయడం జరిగిందన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు గాని, చేపలు పట్టేందుకు వెళ్లేవారు గానీ, పశువుల కాపరులు గాని, మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్లేవారు గానీ గోదావరి నదువైపు వెళ్ళవద్దని, ఆయన సూచించారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం వల్ల కొట్టుకుపోయే అవకాశాలు మెండుగా ఉన్నందువల్ల పలు జాగ్రత్తలు నది పరివాహక ప్రాంత ప్రజలు చేపట్టాలని ఎస్సారెస్పీ కార్య నిర్వాహక ఇంజనీరింగ్ అధికారి ఎం. చక్రపాణి కోరారు.

## మండలంలో పలు బాధిత కుటుంబాలను మండలంలో పలు బాధిత
## కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి





అక్షర విజేత మోర్తాడ్ :

మండల కేంద్రమైన బాల్కొండ గ్రామంలో గల పోచమ్మ గల్లికి చెందిన గ్రామ వృద్ధి కమిటీ సాయన్న మృతి చెందడంతో, వి.హెచ్పి,నరేందర్ తల్లి చనిపోవడంతో, దామోదర్ ఆర్ట్స్అనే వ్యక్తి చనిపోవడంతో, పవన్ తండ్రి చనిపోవడంతో, ఆదివారం రోజున ఆయా కుటుంబాలను సందర్శించి పరమార్షించి బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సంతాపం తెలియజేశారు. కిషన్ నగర్ గ్రామానికి చెందిన శంకర్ పంతులు సతీమణి జోసాని ఉమారాజు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా మండలంలోని దూదిగాం గ్రామానికి చెందిన షబ్బీర్ మృతి చెందడంతో, చా కిర్యాల్ గ్రామంలో నాకెపు ఎర్రన్నమృతి చెందడంతో ఆయా బాధిత కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. సావెల్ గ్రామానికి చెందిన జిట్ట సురేష్ రెండు కిడ్నీలు చెడిపో యి అనారోగ్యానికి కావడంతో కుటుంబ సభ్యులను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి, సంతాపం తెలియజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాల్కొండ, మెండోరా మండలాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- 317 జిఓ టీచర్స్ ను సొంత జిల్లాలకు పంపాలి
- ఓపిఎస్ ను అమలు చేయాలి
- పెండింగ్ లో ఉన్న 5 డీఏలను ఇప్పించాలి
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మెదక్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు సుంకరి కృష్ణ



అక్షరవిజేత,పాపన్నపేట

అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మెదక్ జిల్లా
పి ఆర్ టి యు అధ్యక్షులు సుంకరి కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన మెదక్ జిల్లా పిఆర్టియు నూతన కార్యవర్గ సమావేశం లో 22 మండలాల పి ఆర్ టి యు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు తదితరులు హాజరయ్యారు. జిల్లా పిఆర్టియు కార్యవర్గ సమావేశం అధ్యక్షులు సుంకరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు సుంకరి కృష్ణ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 317 జీవో లో నష్టపోయిన ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత జిల్లాలకు పంపాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలతో పాటు త్వరితగతిన పిఆర్సి ని ఇప్పించాలని, బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులను వారి సొంత స్కూల్ కు పంపించేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ అంశం పైన కూడా ప్రత్యేక దృష్టి సాధించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా ఓపిఎస్ పాత పెన్షన్ స్కీంను అమలు చేసి హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఎస్సి పరిధిలో పనిచేస్తున్నఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్,రాష్ట్ర, జిల్లా బాధ్యులు వెంకట్రామిరెడ్డి, దుర్గయ్య బసవరాజ్, దుర్గయ్య,
ఎల్ మల్లారెడ్డి, నాగులు మీరా, సత్యనారాయణ రెడ్డి, మహిళా విభాగం నాయకురాలు స్వరూప రాణి, శ్రీజ్యోతి , మహేష్ కుమార్, దీప, అంజిబాబు, అమీరుద్దీన్, ఇమ్మడి సంతోష్ కుమార్, శిరిగె చంద్రశేఖర్, హరిబాబు, పంతులు రాజు, నరేందర్ రెడ్డి , సుభాశ్ రెడ్డి,
యాదవరెడ్డి, సిద్దీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది







అక్షరవిజేత, దేవరకొండ రూరల్

కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది.రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు.మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్ట రు.ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు వారి ఉసురు తప్పదురైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న కాంగ్రెస్.పేదల ఇండ్లను, జీవితాలను పడకొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన. రైతులను అరిగోస పెడుతున్నారురుణమాఫీ మోసం చాలదన్నట్లు ...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానేఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు.రైతులకు ఇవ్వాల్సిన ఈ వర్షాకాలం రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద రాస్తారోకో, ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు రమావతనర్సింహ, జనీబాబా,బాబా,ఆఫ్రోజ్,పల్లా లోహిత్ రెడ్డి,నల్లగసు సత్యనారాయణ, సూరి,యువజన విభాగం మండల,పట్టణ అధ్యక్షులు జెల్ల రేణు,పొట్ట మధు,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్,SK. జమిర్ బాబా,మాడం రాములు,దూడ బావోజీ, జూలూరు రమేష్ గౌడ్,సభవత్ నరహరి,గుండాల వెంకట్,అదరపు హరికృష్ణ,జానీ,పగిడిమర్రి సతీష్,నే నావత్ కళ్యాణ్,మల్లేష్ నాయక్,కొమ్ము ఉదయ్,లెండల లక్ష్మీకాంత్, వెంకటేష్, శ్రీను,రవి,మహేష్, శ్రీనివాస్, మల్లేష్,ప్రవీణ్,ఉన్నారు.

# తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ
# సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశయి








**అక్షర విజేత ఖమ్మం:-**

కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు నూతన రెవెన్యూ చట్టం రాష్ట్ర ప్రజలకు వరం గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పూర్తిగా ఆశాస్త్రీయం ధరణితో రాష్ట్రంలోని 70లక్షల మంది రైతుల్లో 50లక్షల మంది భూ బాధితులే తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ధ్వజం ఎత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 5,139 మంది వీఆర్వోలకు తీవ్ర అవమానం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పూర్వ వీఆర్వోలకు సముచిత స్థానం రాష్ట్రంలో చనిపోయిన 178 మంది వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ సర్కారు మేలు మరువం నేడు ఖమ్మంలో 'గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ, వీఆర్వోల పాత్ర' అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ఖమ్మంలో అవలోకనం చేసుకుం.దాం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న 'నూతన రెవెన్యూ చట్టం భూమాత.. తోనే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా 70లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందనీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతోనే పూర్వ వీఆర్వోలకు సముచిత స్థానం దక్కుతుందని తెలంగాణ' గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు, వీఆర్వోలు అరిగోస పడ్డారని గరికె ఉపేంద్ర రావు గుర్తు చేశారు. ప్రధానంగా 'గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఆశాస్త్రీయంగా తీసుకొచ్చిన మాయదారి ధరణి పోర్టల్ తో రాష్ట్రంలోని 50లక్షల మంది రైతులు బాదితులుగా మారిపోయారనీ, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ముఖ్యంగా దశాబ్దాలుగా గ్రామస్థాయిలో సుమారు 64 రకాల విధులను నిర్వర్తించి ప్రభుత్వ ప్రతినిధులుగా గౌరవంగా బతికిన వీఆర్వోల వ్యవస్థను నాటి సీఎం కేసీఆర్ అహంకార దోరణితో వీఆర్వోల వ్యవస్థను రద్దుచేయడమే కాకుండా రాష్ట్రంలోని 5,139 మంది ఏఆర్వోలకు ఉద్యోగ భద్రతలేక తీవ్ర మానసిక వేదనతో 178 మంది వీఆర్వోలు బలవన్మరణాలు, మానసిక రుగ్మతలతో చనిపోయారనీ, ఇవన్నీ గత ప్రభుత్వం తీసుకున్న వీఆర్వోల వ్యవస్థ రద్దు ఫలితమేనని..' తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు అన్నారు. "వీఆర్వో వ్యవస్థ రద్దు చట్టం, 2020" ప్రకారం వీఆర్వోలను జూనియర్ అసిస్టెంట్ తత్సమాన పోస్టుల్లో నియమించాల్సి ఉండగా, కొన్ని ప్రభుత్వ శాఖలలో శాంక్షన్డ్ పోస్టులు లేక జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన "తోటమాలి/వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/కామటి / స్వీపర్" వంటి పోస్టుల్లో నియమించారని గరికె ఉపేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్(రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం సమీపంలోని) లో 'గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ, వీఆర్వోల పాత్ర..' అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన రెవెన్యూ చట్టం భూ మాత తోనే రాష్ట్రంలోని రైతులకు, సమాన్య ప్రజలతో పాటు పూర్త వీఆర్వోలకు సముచిత స్థానం కలుగుతుందన్నారు. అందుకే కొత్త ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల పార్ట్ బీ తో 18లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారనీ, కాస్తు కాలం తొలగించడంతో మరో 9లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారనీ, మొత్తం మీద రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతుల్లో ఏకంగా 50లక్షల మంది రైతులు:

**బాధితులుగా మారిపోయారని గరికె ఉపేంద్ర రావు విమర్శించారు.**

**కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు...**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న భూమాత చట్టంతో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించుకునేలా వెసులుబాటు కల్పించడానికి వీలుగా చట్టం రూపొందించడం గొప్ప వరమని గరికె ఉపేంద్ర రావు అన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రెవెన్యూ కోర్టులు ఏర్పాటు చేసేలా రూపకల్పన చేయడం శుభ పరిణామమని అన్నారు. సమస్త రైతుల భూముల పరిరక్షణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, కట్టుదిట్టమైన చర్యలకు భూమాత చట్టంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ పరమైన విధులు నిర్వర్తించడానికి ఒక అధికారిని ఏర్పాటు చేసేందు కు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షించదగిన విషయమన్నారు. ప్రతీ 2వేల జనాభాకు ఒక సహాయకుడు, 10,954 రెవెన్యూ గ్రామాలుగా, సుమారు 16వేల క్లస్టర్లలో ప్రతీ క్లస్టర్కు ఒక ఉద్యోగిని నియమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సారథ్యంలో తీసుకొస్తున్న భూమాత చట్టం రెవెన్యూ వ్యవస్థలోనే ఒక సంచలన నిర్ణయమనీ, ఈ చట్టం కోసం యావత్ రాష్ట్ర ప్రజలు వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలన తీరుతో రాష్ట్రంలో చనిపోయిన 178 మంది వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ సర్కారు మేలు మరువమని గరికె ఉపేంద్రరావు అన్నారు.

**వీఆర్వోల పాలిట శాపంలా మారిన గత బీఆర్ఎస్ పాలన..**

గత బీఆర్ఎస్ పదేండ్ల పాలన పూర్తిగా రైతులు, వీఆర్వోల పాలిట ఓ పీడ కలలా, శాపంలా మారిపోయిందని గరికి ఉపేంద్ర రావు అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో నాడు ఉన్న 5,139 మంది వీఆర్వోలను జీఓఎంఎస్ నెంబర్ 29 ద్వారా 19 సెప్టెంబర్ 2020 ద్వారా వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి రెండేండ్ల పాటు వీఆర్వోలకు ఎలాంటి జాబ్ చార్ట్ లేకుండా పెట్టిదాకీరికి, మానసిక వేధనకు గురిచేసిన కేసీఆర్ ప్రభుత్వం రైతులు, వీఆర్వోల ఉసురు తగిలి మట్టి కొట్టుకుపోయిందన్నారు. జీఓఎంఎస్ నెంబర్ 121 తేదీ 23 జులై 2022న రీడిప్లాయిమెంట్ చేస్తూ అర్ధరాత్రి వేళ కలెక్టర్ కార్యాలయాల్లో లాటరీ పద్ధతిన వీఆర్వోలను అందరినీ అమానవీయంగా, నిర్దాక్షిణ్యంగా ఉద్యోగుల హక్కులు విస్మరించి వివిద అటానమస్ బాడీల్లోకి నెట్టివేసి చేతులుదులుపుకున్నారని మండిపడ్డారు. ఫలితంగా జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన "తోటమాలి/ వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/ కామటి / స్వీపర్" వంటి పోస్టుల్లో నియమించారని గరిక ఉపేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వో వ్యవస్థ రద్దు ఫలితంగా పీ ప్రొటెక్షన్, సర్వీస్ ప్రొటెక్షన్ కోల్పోయారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములు, ఆస్తుల పరిరక్షకులుగా, సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక, ఎన్నికల విదులు, ప్రొటోకాల్, ప్రొటోకాల్, ప్రకృతి విపత్తుల సమయంలో శాస్త్రీయమైన అంచనాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించే వీఆర్వో వ్యవస్థ రద్దు చేయడంతో పాటు వారికి సంబంధంలేని శాఖలో విధులు నిర్వర్తించాల్సి రావడంతో పాటు ఆయా పని ప్రదేశాల్లో అనేక రకాల వివక్షలకు గురయ్యారని గరికి ఉపేంద్రరావు అన్నారు. వీఆర్వోలను లంచగొండులుగా, అవినీతి పరులుగా కేసీఆర్ ప్రభుత్వం చిత్రీకరించి మానసిక హింసకు గురిచేసిందన్నారు. ఫలితంగానే రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో 178 మంది వీఆర్వోలు ఆకాల మరణం చెందరనీ, అయినా వారికి కారుణ్య నియామకాలు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో చనిపోయిన 178 మంది వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్

**సర్కారు మేలు మరువలేమని ఉపేంద్ర రావు అన్నారు. భూమాత చట్టం కోసం అహర్నిశలు పనిచేస్తాం... రాష్ట్ర ) అవ్యర్థులు ఉపేందర్**

సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నేతృత్వంలో నూతనంగా రూపుదిద్దుకుని అమలుకు సిద్ధంగా ఉన్న భూమాత తోనే రైతులకు, రెవెన్యూ వ్యవస్థకు బలోపేతం, అని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా ప్రతీ రెవెన్యూ క్లస్టర్కు ఉద్యోగిని నియమిస్తామని చెప్పడం పూర్వ వీఆర్వోలకు గొప్ప వరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు చర్యలతో బాధితులుగా మారిన రాష్ట్రంలోని 5,139 మంది పూర్వ వీఆర్వోలకు మళ్లీ కొత్త చట్టం ద్వారా స్థానం కల్పించి మా సేవలను వినియోగించుకోవాలని గౌరవ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గరికె ఉపేంద్రరావు వేడుకున్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న భూమాత చట్టం కోసం అహర్నిశలు పనిచేసి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తామని గరికె ఉపేంద్రరావు కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీ ఇచ్చారు.ధరణి పోర్టల్ యావత్ రెవెన్యూ వ్యవస్థ, వీఆర్వోలు, రైతుల పాలిట ఓ పీడ కల అని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు విమర్శించారు. ధరణి పోర్టల్ వల్ల తమ భూములు కోల్పోయిన రైతుల ఆగ్రహంతో కుత్బుల్లాపూర్ మెట్లో తహసీల్దార్ పనిచేసిన విజయరెడ్డి దారుణ హత్యకు గురయ్యారనీ, నిజామాబాద్లో మరో తహసీల్దార్ మానసిక వేదనతో బలవన్మరణాకి పాల్పడ్డారని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో 17 మంది వీఆర్వోలను జీసీసీలో విధులుకేటాయించడంతో వారు పెట్రోల్ పంప్ ఆపరేటర్లుగా, రేషన్ డీలర్లుగా బతుకీడుస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో సమస్యల పరి ష్కారానికి భూమాత చట్టం సమూలంగా మార్గం చూపనుందనీ, పల్లెల్లో మళ్లీ మంచి వాతావరణం నెలకొనే వీలుందని గరిక ఉపేంద్రరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, సున్నం రామరావు, ప్రసాద్ వి రామారావు జిల్లా నాయకులు స్వామి దాస్ ,నాగేంద్రబాబు, ఎస్ కె సుభాని లక్ష్మీ నర్సు కృష్ణ, యల్లమంద, వరలక్ష్మి, విజ య లక్ష్మి వెంకటరమణ, మేడికొండ బాలయ్య, బండ కృష్ణయ్య, చర్ల శ్రీనివాసరావు, తదితల్లి కార్యక్రమంలో పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## బాధిత కుటుంబానికి కాయితీ ఆశాదీప్ రెడ్డి ఆర్థిక సాయం



**అక్షరవిజేత,చారకొండ:**
గోకారం గ్రామానికి చెందిన జక్కుల పెద్దమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి,పెద్దమ్మ మరణించిన విషయం గోకారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకొని వారి దశదినకర్మకు10 వేలు కుటుంబ సభ్యులకు నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతిరెడ్డి భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి కొండల్,నాయకులు
–ామాచారి,ఎల్లేటిఅశోక్,జమ్ములనాగేష్,ఎట్టిభగవంతు,మల్లయ్య, గెల్వయ్య,ఎల్లయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా





**అక్షర విజేత మల్యాల కొండగట్టు**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ,రైతు భరోసా అమలు చేయాలని మల్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టి సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కల్గించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు.కేసీఆర్ 100 శాతం సంక్షేమం దిశగా వెళ్తే రేవంత్ సంక్షోభం దిశగా వెళ్తున్నారని సింగిల్ విండో అధ్యక్షుడు బోయిన్ పల్లి మధుసూదన్ రావు విమర్శించారు.వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేసి,రుణమాఫీ,రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బద్దం తిరుపతి,సామల దేవరజం,గడ్డం రాజేశం,ప్రవీణ్, అజారుద్దీన్,నర్సయ్య,అనీల్ రెడ్డి, దశరతం,శ్రీను,గుడిసె రవన్న,ఎండీ అమీర్,తిరుపతి గౌడ్,సంతోష్,శ్రీను,వెంకటేష్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా లాటరీ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తుల పైన కేసు నమోదు

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
ఆదివారం ఉదయం 11 గంటలకు పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించుచుండగా ఆసిఫాబాద్ పట్టణంలోని ఆదిలాబాద్ క్రాస్ రోడ్ వద్ద నలుగురు వ్యక్తులు లాటరీ టికెట్ అమ్ముతూ పోలీస్ వారికి రెడ్ హ్యాండెడ్ గా దొరికినారు, ఈ నలుగురు వ్యక్తులు అసిఫాబాద్ మండలంలోని జండగూడ గ్రామానికి చెందినవారు జెండాగూడ యూత్ బులాయి అనే పేరుతో లాట్ లాటరీ టికెట్లు ముద్రించి ప్రతి టికెట్ ని వంద రూపాయల చొప్పున అమ్ముతున్నారు వీరు లాటరీ ద్వారా యాక్టివా స్కూటీ మరియు 32 ఇంచుల స్మార్ట్ టీవీ బహుమతి కలదని ఫ్లెక్సీ ద్వారా ప్రచారం చేస్తూ ప్రతి టికెట్ పై వంద రూపాయలు కలెక్ట్ చేస్తున్నారు మరియు లాటరీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు.

**నిందితుల వివరాలు**

1)దుర్గం బాబురావు 2)దుర్గం నాందేవ్ 3)దుర్గం శ్రీనివాస్ 4)దుర్గం కోటేశ్వర్ అందరూ జెండా గూడ గ్రామస్తులు కావున ఎవరైనా అనుమతి లేకుండా లాటరీ టికెట్లు అమ్మడం కానివ్వండి లాటరీ ద్వారా వచ్చే డబ్బులతో బహుమతి ప్రధానం చేయడం గానీ చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతుంది

# రాష్ట్ర పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

### - ఖమ్మం జిల్లాపెన్షనర్ల సంఘం డిమాండ్




**అక్షర విజేత ఖమ్మం:-**
చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సమస్యలను తక్షణ0పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్ పిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్చేశారు. పెన్షనర్ల సంఘం సమావేశం ఆదివారం స్థానిక రోటరీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. సమావేశంలోపరిశ పుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సానుకూల ధృక్పథంతోఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం నగదు రూపంలో చెల్లించాలని, పిఆర్సిని సత్వరంవిడుదల చేయాలని పుల్లయ్య కోరారు. పెన్షనర్లు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సాయం పొందేందుకు ఇబ్బందులుఎదుర వుతున్నాయని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని,పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శరత్ బాబు కృష్ణకుమారి, సత్యం, అబ్దుల్ జబ్బార్ గుబ్బల వెంకటేశ్వర్లు గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

- రైతులను మోసం చేసిన కాంగ్రెస్
- రైతు భరోసా ఇచ్చేంతవరకు ప్రభుత్వాన్ని వదలం
- రైతులతో కలిసి ఉద్యమిస్తాం... ప్రభుత్వం మెడలు వంచుతాం
- బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు
- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి





**అక్షరవిజేత,పాపన్నపేట**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందని టిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి, వర్ష కాలం పంటకు రైతు భరోసా ఇచ్చేంతవరకు, రైతులతో కలిసి పోరాడుతామని అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో పాపన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మెదక్-బొడ్మడ్ పల్లి రహదారి పై బిఆర్ఎస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు పంటలకు కలిపి రూ.20వేల కోట్లు రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. ఆ రూ.20వేల కోట్ల నుంచే రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసి, రైతులకు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. భారాస రైతుల పక్షాన పోరాడుతూ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. రైతు భరోసా ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 40 శాతం రుణమాఫీ పూర్తికాకున్నా, 100 శాతం పూర్తి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. సోయిలేని ప్రభుత్వం గద్దెనెక్కడంతో రైతులు ఆగమైతున్నారని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టి సోములు,మాజీ ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట సొసైటీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమ్మరి జగన్, బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేశం గుప్తా,కిష్టయ్య, బాబా గౌడ్, అంటోనీ, పూల్ సింగ్, నిజాం, మల్లేశం, శ్రీనివాస్, సాయిలు తో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై మర్కుక్

# మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల నిరసన

- రైతుల విషయంలో మొండి వైఖరి సరికాదు
- ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దహనం





**అక్షర విజేత గజ్వేల్ :**
మర్కూక్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి మండల ముఖ్య నేతల ఆధ్వర్యంలో గత ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు రైతులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలి రైతు భరోసా విషయంలో రైతులకు మొండి చేయి చూపించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎకరాకి 15 వేల రూపాయలు రైతుబంధు ఇస్తానని రైతులకు మాట ఇచ్చి వర్షాకాలం రైతుబంధు ఎగ్గొట్టి రైతుల ఉసురు పోసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎగనామం పెట్టిందని, ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తా అని చెప్పి అధికార పీఠం ఎక్కగానే రైతులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, గోలి నరేందర్,మాజీ సర్పంచ్ లు అచ్చం గారి భాస్కర్,ఎర్రబాగు అశోక్,లక్ష్మి రాములు గౌడ్, మాదవి రాజి రెడ్డి,గడ్డం ప్రసాద్, గాయత్రి బాల్ నర్సయ్య,పాక్స్ కమ్మరి బాలరాజ్,మర్కూక్ గ్రామ శాఖ అధ్యక్షుడు అజయ్ రెడ్డి,పాతూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు

# మూసీ ప్రక్షాళనపై బి.ఆర్.ఎస్.పార్టీది అనవసర రాద్ధాంతం

**అక్షర విజేత నర్సింహులపేట**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తు నిర్వాసితులను రెచ్చగొడుతున్నారని

మల్లన్న సాగర్, మూసీ బాధితుల వద్దకు పోదాం అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి టీ. హరీష్ రావు సవాల్ చేయడం హాస్య పదంఅని పేర్కొన్నారు,మల్లన్న సాగర్ కు హరీష్ రావు వెళితే అక్కడి జనమే అడ్డుకున్న సంగతి మరువరాదని గుర్తుచేశారు. మేము నిర్వాసితులకు అండగా ఎప్పుడు అక్కడ ఉండే వాళ్ళమేనని, మల్లన్న సాగర్ నిర్వాసితుల పట్ల కేసీఆర్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను వారు మరిచిపోలేదన్నారు. గతంలో హుస్సేన్ సాగర్ నీళ్ల కొబ్బరి నీళ్ల చేస్తా చుట్టూ ఆకాశహార్మోనియలునిర్మిస్తాఅనిచెప్పిన బి. అర్. ఎస్ పార్టీ ఎందుకు నిర్మించలేదని. మూసీ మీద మీకున్న అభ్యంతరం ఏమిటీ .? అని హరీష్ రావును ప్రశ్నించారు. ప్రభుత్వానికి మూసీ ప్రక్షాళనపై సలహాలు సూచనలు ఇవ్వకుండా.. మురికి అలాగే ఉండాలి అంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారుబీ.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో ఆ పార్టీ చెప్పిన ఎన్నికల హామీలన్ని అమలుకు నోచుకోక తెలంగాణ వనరులు కొల్లగొట్టబడ్డాయని విమర్శించారు. బీఆర్ఎస్ ఇస్తామన్న లక్ష



ఉద్యోగాలు ఇవ్వలేదని, మేము పది నెల్లలో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గ్రూప్ 1 ఇప్పటికే ఓసారి వాయిదా వేశారని, ఉద్యోగాలు ఇస్తే, మూసీ ప్రక్షాళన చేస్తే కాంగ్రెస్ కు పేరొస్తుందని బీఆర్ఎస్, బీజేపీలు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాస యాకయ్యదోమల యాదగిరి చల్లమధు, గుగులోతు రాజకుమార్, దేవీలాల్ తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అమ్మవారికి బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ**

నగరంలోని వినాయక నగర్, కంటేశ్వర్ లో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో ఒకటి బోనాల పండుగని, రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసం నుండి ప్రజలందరు భక్తి శ్రద్దలతో బోనం చేసి అమ్మవారిని కొలవడం అనవయితీగా వస్తుందని అన్నారు.భక్తి శ్రద్దలతో అమ్మవారికి పూజలు చేసి, నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని, పిల్ల,జల్లా, గొడ్డు,గోదా అన్నింటిని కాపాడాలని ఆ అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు. అమ్మవారే స్వయంగా తమ ఇంటికి వచ్చినట్లు భక్తులందరు భావిస్తారని, అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అన్నారు. అమ్మవారు ఇందూర్ నగర ప్రజలందరిని అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కాపాడాలని, ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు



తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ , మహిళా కోఆర్డినేటర్ నా గొల్ల కళ, మహాలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, బీజేపీ నాయకులు,19 వ డివిజన్ నాయకులు,మున్నూరు కాపు సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరామ్ కు పాత పెన్షన్ పోరాట సమితి నాయకుల వినతి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ కు విచ్చేసిన ఎమ్మెల్సీ కోదండరామ్ ని 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కలిసారు. 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆలస్యంగా పోస్టింగ్ లు ఇవ్వడం వలన దాదాపు 9000 ల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు సిపిఎస్ విధానం లోకి వచ్చారని ఇలాంటి వారందరికీ కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు అమలు చేయాలని సూచించిందన్నారు. దేశం లోని అనేక రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా 2003 ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశాయని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు రవింధర్, విజయ్ కుమార్, గుత్ప ప్రసాద్,



సురేందర్, శ్రీహరి, రామకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, గంగాధర్, శ్రీధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం
## = రైతు భరోసాను అందించాలని టిఆర్ఎస్ శ్రేణుల డిమాండ్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :**

రైతులకు తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరుతూ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే బిగాలా గణేష్ గుప్త ఆదేశాల మేరకు నగర టిఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ దాదాన్న గారి విట్టల్ రావు, నగర అధ్యక్షుడు శిల్ప రాజు, మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై కన్నీర చేశారని వారు ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, రైతు భరోసా మర్చిపోయిందని తెలిపారు.పంటలు కోతకు వచ్చినా గాని, పంటకు రైతు భరోసా ఇవ్వక పోవడం సిగ్గుచేటన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అట్టకెక్కించారని తెలిపారు. రైతు రుణమాఫీని తుంగలో తొక్కి సగం మందికి మాత్రమే రైతు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రైతు భరోసా ఇప్పటివరకు అందించలేదని అన్నారు. తిరుగుబాటు మొదలవుతుందని అన్నారు.రైతుబంధు , రైతు భరోసా లేకుండానే సగం మందికి రుణమాఫీ ఇచ్చి చేతులు దులుపుకున్నార నీ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో 100% రుణమాఫీ చేస్తానన్న మాటలు ఎక్కడికి పోయాయని రైతన్నలు మండిపడుతున్నారని అన్నారు. వెంటనే ఎన్నికల ముందు హామీ ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు, రైతుబంధు. రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుదాం రవిచందర్,దండు శేఖర్, ఎనగందుల మురళి,జగత్ రెడ్డి ,పరమేష్, నీలగిరి రాజు,మల్కాయి మహేందర్, గాండ్ల లింగం, చింతకాయల రాజు,విట్ఠల్,మధుకర్ రెడ్డి, సనఉల్లా, గంగామని తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరం పై పోలీసుల దాడి





**అక్షర రజిత గజ్వేల్ :**

గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బయ్యారం గ్రామ శివారు నక్కకీర్తి గంగాధర్ మేకల షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 06 ఆరు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 34,370/- వేల రూపాయలు, 2 మోటార్ సైకిల్లు, 2 కార్లు, 6 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.

గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

పేకాట ఆడిన వారు

1 నక్కకీర్తి గంగాధర్, నివాసం బెజగం
2 ఎన్, సంతోష్ కుమార్, నివాసం గజ్వేల్ పట్టణం
3 ఏలూరి భాగయ్య, నివాసం గజ్వేల్ పట్టణం.
4 బుద్దరి దయాకర్, నివాసం గజ్వేల్ పట్టణం.
5 ఉప్పల గౌరయ్య, నివాసం గజ్వేల్ పట్టణం
6 కంసారం వెంకటేష్, నివాసం దౌల్తాబాద్.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగాఉంచడంజరుగుతుందన్నారు.

## తక్షణమే అందుబాటులోకి తేవాలి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు



**అక్షరవిజేత, దేవరకొండ**

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయని మాకు కరెంటు నీటి వసతి కల్పించగలరని జూన్ నెల తేదీనాడు విన్నవించుకున్నారు ఎమ్మెల్యే జూన్ 15 తేదీ వరకు కరెంటు నీటి వసతి పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇంతవరకు కరెంట్ గాని నీటి వసతి గాని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి పూర్తిస్థాయిలో రాకపోవడం చాలా బాధాకరం మాకు కరెంటు నీటి వసతిని కల్పిస్తే మేమంతా ఆ ఇండ్లలో నివాసం ఉంటామని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కోరుకుంటున్నారు కరెంటు మీటర్లు పెట్టారు గాని వాటికి కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారు వెంటనే వాటర్ సౌకర్యం విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు

## డీఎస్సీ లో ఉత్తీర్ణతపొందిన అభ్యర్థులకు సన్మానం

**అక్షర విజేత నందిపేట్ :**

ఈరోజు నందిపేట్ మండల కేంద్రంలో మొన్నటి డీఎస్సీ లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన మౌనిక,రేఖ, సతీష్, భూషణ్ లను నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ గారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మీరు మీ వృత్తిలో విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని మీ కష్టానికి పలితం రేవంత్ రెడ్డి సర్కార్ కాంగ్రెస్ పార్టీ తీర్చింది. కావున నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ తరుపున రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు అదేవిదంగా నందిపేట్ మండల%శీ%లో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జ్యోతి నారాయణ, వైఎస్ గంగాధర్,బెంజర్ గంగన్న, ఇసూబ్, ప్రభుదాస్, పీరాజీ నాగరాజ్, నిఖిల్, అఫ్జల్, మేరా శ్రీను, గంగూలాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్నాతో హోరెత్తిన మహేశ్వరం



**అక్షర విజేత మహేశ్వరం**
మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,అదేశాలమేరకు మహేశ్వరం మండల కేంద్రంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పాండు యాదవ్,పి.ఎ.సి.ఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, అధ్యక్షతన రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 420 పథకాలు (హామీలు) అన్నీకూడా తుంగలో తొక్కారని రాష్ట్ర ప్రజలకు తేటతెల్లం అయ్యింది.. కనీసం రైతులకు ఇచ్చిన హామీల్లో కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ చివరి రైతు వరకు కుటుంబానికి రూ 2,00,000/- లక్షలు (సంపూర్ణ) రుణమాఫీ చెయ్యాలి దానిగురించి మాట్లాడే నాదుడే లేడు, ఈ ప్రభుత్వం రుణమాఫీ ఎలా ఉందంటే బోజనాలకోసం పంతిలో అందరిని కూర్చోబెట్టి సగం మందికి వడ్డించిన తరువాత మిగితా సగం మందికి భోజనాలు అయిపోయాయి అని చెప్పిన చెందగా ఉంది ప్రభుత్వ రుణమాఫీ చేసిన తీరు,ఇక రైతు భరోసా గురించి మాట్లాడుకుంటే రైతు భరోసా ఖరీఫ్ సీజన్ కు రావాల్సిన ఎకరాకు రూ. 75,000/- ఇవ్వనేలేదు,రబీ సీజన్ వచ్చేసింది ప్రభుత్వం మొద్దునిద్ర వదిలి ఇవన్నీ అమలు చెయ్యాలి..ఇదేవిదంగా కొనసాగితే రానున్న రోజుల్లో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు,మంత్రులు, ముఖ్యమంత్రితో సహా ఎవ్వరినికూడా "తెలంగాణ రైతులు,రైతు సంఘాలు మరియు మా బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు" మిమ్మల్ని బయట తిరగనివ్వమని హెచ్చరిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఖబడ్దార్ ఖబడ్దార్ సీఎం ఖబడ్దార్ అంటూ నినాదాలు చేసిన నాయకులు, కార్యకర్తలు, రైతులుసంబంధిత శాఖ మంత్రి రైతు భరోసా ఇవ్వడం సాధ్యం కాదని నిర్మొహమాటంగా చెప్పడం గమనార్హం,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ,పోతర్ల అంబయ్య యాదవ్ ,బుస్సగళ్ల జంగయ్య ,మునగపాటి నవీన్ ,కాడమోని ప్రభాకర్ , నిమ్మగూడం సుదీర్ గౌడ్ ,సయ్యద్ ఆదిల్ అలీ ,యూత్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ,దుద్దు కృష్ణ యాదవ్, వద్ది అశోక్ ,సున్నం కృష్ణ ,మోతే కృష్ణ ,రవీన ,వెంకటేష్ యాదవ్ ,ఎం .ఆంజనేయులు,రతన్ .జానా రెడ్డి,, బొల్లు శ్రీశైలం,మోతిలాల్,చెంద్రయ్య,రాములు,సురేష్,శ్రీశైలం,రాజు,రాములు,శ్రీనివాస్ .శివకుమార్,మల్లేష్,గణేష్ గౌడ్,.దర్శన్,యాదయ్య,నరేష్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,అశోక్ రెడ్డి సత్తయ్య .కృష్ణ,సాయిరాం,నర్సింహ రెడ్డి ,పబ్బ. ఆంజనేయులు గౌడ్ కర్రోళ్ళ రాజేష్ ,జెల్ల.రాఘవేందర్, నందు .వీరబాబు,బీరప్ప .రవి,రాజు ,కొంద్ర శివ,సంతోష్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు,రైతులు,రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ



**అక్షర విజేత గజ్వేల్:**
గజ్వేల్ స్థానిక రామాలయం దేవాలయంలో వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత గజ్వేల్ ప్రజ్ఞపూర్ వారి ఆధ్వర్యంలో కన్యక పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గో సేవ, నిరుపేదలకు నిత్యవసర సరుకులు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ భానురి నర్సింలు, రీజియన్ చైర్మన్ మహంకాళ శ్రీనివాస్, జోన్ చైర్మన్ తోడుపునూరి కృష్ణ వేణి, డిస్టిక్ ఆఫీసర్ కొండా శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్ సేవలు అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, వాసవి క్లబ్ యూత్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రెసిడెంట్ జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్ కుమార్, కోశాధికారి కాపర్తి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ మరియాలా అనిత ప్రధాన కార్యదర్శి తెరాల పద్మ కోశాధికారి మహంకాళి చండిక,కిరాణా వార్తక సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ సిద్ది బిక్షపతి, వెంకటేష్, ఉమేష్ ప్రశాంత్, సిద్ది రామచద్రం, సత్యనారాయణ, ఉప్పలా చంద్రశేఖర్, రామచంద్రం, బుస సిద్దేశ్వర్, రమేష్, మల్యాల భద్రయ్య క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**

**పిలుపుమేరకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ**

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నిరసన






**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా, జాతీయ రహదారిపై నిరసన చేపట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆదివారం అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందిఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా అందిస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వచ్చే ఎన్నికలలో తెలంగాణ ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలపడం జరిగింది రైతు భరోసా రైతు బంధు ఇచ్చేవరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు మండల నాయకులు బీఆర్ఎస్ గ్రామ నాయకులు మహిళ నాయకురాలు ,రైతు సమితి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా ఇవ్వాలి

### రైతు భరోసా ఎగవేత పై ధర్నా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**అక్షర విజేత నారాయణపేట /ధన్వాడ**
రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు యువ నాయకులు రైతులు పాల్గొన్నారు



## 36 గంటల్లో బాలుడి కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు

### . . . బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు




**అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి :**
నిజామాబాద్ జిల్లా కేంద్ర జనరల్ ఆసుపత్రి నుంచి బాలుడి కిడ్నాప్ కేసు ను పోలీసులు 36 గంటల్లో చేదించారు. నిజామాబాద్ 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 18న కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రానికి చెందిన రాజు, లక్ష్మీలు రాత్రి జీజీహెచ్ ఆవరణలో ఇద్దరు పిల్లలతో నిద్రించారు. నాందేడ్ జిల్లాకు చెందిన అంజూమ్ బేగం ఆమె పది సంవత్సరాల కూతురు, దుర్గప్రభు రావుబా మోహితే అను ముగ్గురు తల్లిదండ్రుల పక్కన నిద్రిస్తున్న మణికంఠ(1)ను ఎత్తుకుని వెళ్లిపోయారు. బస్టాండ్ వద్ద ఆటో మాట్లాడుకుని రైల్వేస్టేషన్ కు వెళ్లి నాందేడ్ వెళ్లేందుకు ప్రయత్నించారు. రైలు అనుకున్న సమయానికి లేకపోవడంతో ఆటోలో బోధన్ రోడ్డులోని నాందేడ్ కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో సీసీటీవీ పుటేజిల ఆధారంగా పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడిని కిడ్నాప్ చేసిన ఇద్దరు మహిళలపై ఏమైనా పాత కేసులు ఉన్నాయా అని విచారిస్తున్నామని తెలిపారు. వారిద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. బాలుడి కిడ్నాప్ కేసును చాకచక్యంగా చేదించడంలో ఏఎస్సై షకీల్, కానిస్టేబుళ్లు గంగారాం, అనూష, కేర్భాజి, రాములును అభినందించారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**అక్షరవిజేత,వర్ధన్నపేట :**
వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్ ఉపాధ్యాయులు భారత్ పరపతి సంఘం వ్యవస్థాపకులు బంగారు కుమార్ స్వామి స్వర్గస్తులైనారాని తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ,వీరి వెంట వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజకుమార్ ఉపాధ్యక్షులు వెళుమక%శీ%టి గిరి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి మల్లె పాక అనిల్ కుమార్ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు ఐత రవికుమార్ సీనియర్ బిజెపి నాయకులు దేవేందర్ రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రైతులను దగా చేస్తుంది.

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రుణమాఫీ జరిగింది.**

**పది సంవత్సరాలపాటు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దే.**

**- రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ .**

**- కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ, చేతల పార్టీ కాదు.**

**అక్షరవిజేత కోదాడ.**
మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ధర్నాలో... మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయకుండా రైతులను దగా చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మండి పడ్డారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఎగవేత పై మునగాల టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని విమర్శించారు. రైతులకు వానాకాలం, యాసంగి పంటలకు కలిపి పదిహేను వేల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో వరుసగా పది సంవత్సరాలపాటు రైతుబంధు ఇచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. మాయమాటలతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ప్రశ్నించాలన్నారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీ ఒకటి నెరవేర్చలేదు అన్నారు. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వల్లపు రెడ్డి రామిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రూప్ 1 అభ్యర్థులకు

# ఉచిత బస్సు సౌకర్యం

**-ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నరసప్ప**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గ్రూప్ వన్ ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు శుభవార్త ఇబ్రహీంపట్నం డిపో పరిసర ప్రాంతాల నుండి గ్రూపు 1 ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు 21 అక్టోబర్ 24 సోమవారం నుండి గ్రామాల పరిసర ప్రాంతాల నుండి ఎగ్జామ్స్ సెంటర్ల వరకు ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా ఎగ్జామ్స్ సెంటర్ల వరకు బస్సు సౌకర్యము కల్పించబడినది. అదేవిధంగా మంగళ్ పల్లి ఎక్స్ రోడ్ నుండి సివిఆర్ కాలేజ్ వరకు సెటిల్ బస్సులు నడిపించబడును. కావున గ్రూప్ వన్ రాసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాల్సినదిగా ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నరసప్ప కోరారు.

## ముగిసిన మామడ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫోర్ టోర్నీ





అక్షర విజేత మామడ:

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి దోహద పడతాయని గాయిద్ పల్లి మాజీ సర్పంచ్ రాందాస్ రాథోడ్ అన్నారు. మామడ మండలకేంద్ర%శీ%లో దసరా సెలవుల సందర్భంగా రెండు వారాలుగా నిర్వహిస్తున్న ఎంపిఎల్ క్రికెట్ లీగ్ - నాలుగు లో నాలుగు జట్లు తలపడగా వారియర్స్ మరియు హిట్టర్స్ జట్లు ఫైనల్ చేరాయి.. ఆదివారం ఇరుజట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు.. ఫైనల్లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేపట్టిన వారియర్స్ పది ఓవర్లలో 118/5 పరుగులు చేశారు. రెండో బ్యాటింగ్ చేపట్టిన హిట్టర్స్ టీమ్ కేవలం 40 పరుగులకే అలౌట్ అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సెలవుల సందర్భంగా క్రీడా పోటీలతో మామడ యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెరిగిందన్నారు. ఇందులో భాగంగానే క్రికెట్ మామడ ప్రీమియర్ లీగ్ నాలుగవ టోర్నమెంట్ లో యువత కనబరిచిన ప్రతిభ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఈ క్రీడలలో విజయం సాధించిన విజేతలకు ప్రధమ బహుమతిగా తొమ్మిదివేలు, రెండవ బహుమతి అయిదు వేల రూపాయల నగదును అందించారు. మరియు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు, వారియర్స్ టీం కెప్టెన్ అద్నాన్ ఫైనల్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు స్పెషల్ గిఫ్ట్ గా 500 వందల రూపాయలు అందించినట్లు రాథోడ్ రాందాస్ తెలిపారు. వారం రోజులు గా టోర్నమెంట్ నిర్వహించిన మేనేజ్మెంట్ కి ధన్యవాదాలు తెలిపారు..

# గీత కార్మికుల పక్షాన పోరాటం చేసిన ధర్మ బిక్షం

**- తెలంగాణ రాష్ట్ర గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్**

**- జిల్లా కేంద్రంలో 67వ వార్షికోత్సవ వేడుకలు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

గీత కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి చలించి వారి పక్షాన నిలబడి పోరాటాలు చేశారని తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆఫీస్ కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో 67 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు గీత పనివారాల సంఘం వ్యవస్థాపకులు మాజీ ఎంపీ దివంగత నేత బొమ్మగాని ధర్మ బిక్షం చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ%శీ% జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957 వరంగల్ జిల్లా గార్ల గ్రామంలో తొలి సంఘంగా ఏర్పడిందని ఆయన అన్నారు. గీత వృత్తిని నిర్వీర్యం చేసేందుకు గతంలో ఎన్నో కుట్రలు జరిగాయని ఆ కుట్రలను బొమ్మగాని ధర్మభిక్షం తిప్పి కొట్టారని ఆయన అన్నారు. ఆయన ఒక కులానికి చెందిన వాడు కాదని ఆయన జీవితకాలం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేశారని తెలిపారు. గీత కార్మికుల అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి తాటి చెట్లను పెంచే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పటం హర్షనీయమని అన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా గీత



కార్మికులను ఐక్యం చేసి వారి పక్షాన పోరాటాలు చేశారని అన్నారు. పార్టీలు వేరైనా గీత కార్మికులు తమ వృత్తి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గీత పని వారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కార్మికుల పిల్లలను ఉన్నంత విద్యవంతులుగా తయారుచేసి అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం చెల్లించడంతో పాటు గీత కార్మికులకు 5 వేల రూపాయల పింఛన్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ధర్మ బిక్షం వర్ధంతి, జయంతిని అధికారంగా జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనంజయుడు, తొట్ల ప్రభాకర్, తోగిరి మురళి, అనంతుల జానయ్య, బొడ్డు రామచంద్రయ్య, ఎల్ఐసి వెంక రెడ్డి, జానయ్య, దొంతగాని సత్యనారాయణ, బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, విష్ణు, బూర లింగయ్య, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆత్రం సుగుణక్క




**అక్షర విజేత జైనూర్**

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఢిల్లీలోని జవహర్ భవన్ లో మూడు రోజులపాటు జరిగిన "శక్తి అభియాన్" జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆదివారం ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి జిల్లా యూనిట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క మాట్లాడారు.సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇందిరా ఫెలోషిప్ సభ్యులకు ఆదివాసీల జీవన విధానం,శక్తి అభియాన్ క్లబ్ ల ఏర్పాటుపై అవగాహన కల్పించారు.రాజకీయాల్లో మహిళల ప్రాధాన్యతను పెంపొందించే లక్ష్యంతో 'ఇందిరా ఫెలోషిప్'ని ఏడాది క్రితం రాహుల్ గాంధీ ప్రారంభించటం జరిగిందని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికే 25 'శక్తి అభియాన్' క్లబ్ లు ఏర్పాటు చేశామని అన్నారు.రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మహిళల హక్కులను కాపాడుకోవడం కోసం 'శక్తి అభియాన్' క్లబ్ లు పని చేస్తాయని అన్నారు.నిజమైన మార్పును సృష్టించాలనే ఉద్దేశ్యంతో ఉన్న మహిళలను 'శక్తి అభియాన్'లో భాగస్వాములు చేయడానికి ఇందిరా ఫెలోషిప్ సభ్యులు అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ రాష్ట్ర యూనిట్ ఇంచార్జ్ సౌజన్య, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి ఇందూ

# జ్ఞానధర్మ ప్రచారం



అక్షరవిజేత:రఘునాథపల్లి /పతేశపూర్ :


శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్య ఆశీస్సులతో... ప్రబోధ సేవాసమితి - ఇందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలం పతేశాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాలను పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ ... ప్రపంచ దేశాలలో భారతదేశం చాలా ప్రత్యేకమైనదని తెలిపారు. భారతదేశ ఆకృతి ఒక మనిషి మూట మోసుకునే ఆకృతిలో ఉంటుందని తెలిపారు. కర్మమూట మోస్తున్న జీవులకు జ్ఞానము కావాలన్నారు. అందుకే ఇందూ దేశంలో మొట్టమొదటిగా కృతయుగంలో జ్ఞానం తెలియబడిందన్నారు. అలాంటి భారత దేశంలో మనం పుట్టడం పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు. అలా కృతయుగంలో చెప్పబడిన జ్ఞానమే ద్వాపర యుగంలో శ్రీ కృష్ణ భగవానుడు మనకు మళ్ళీ గుర్తు చేసి భగవద్గీత గ్రంథ రూపకంగా ఇచ్చాడని తెలిపారు.భగవద్గీతలో చెప్పబడిన యోగాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని తెలిపారు. ఒక వస్తువు కొన్నప్పుడు దానికి సమాచార మ్యానువల్ ఏ విధంగా వుంటుందో....కృత యుగంలో మనుషులని పుట్టించిన దేవుడు..వెంటనే ఆకాశ శబ్దం ద్వారా జ్ఞానం చెప్పించి,, ఆ జ్ఞానం సూర్యుడికి, సూర్యుడి నుండి భారత దేశంలో లో గల మనువుకు జ్ఞానం తెలియబడిందన్నారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత జ్ఞానం తెలియాలని ఇంటిఇంటికీ జ్ఞాన ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు - దేవేంద్ర, పంచాక్షరి, ఉపేంద్ర, యాదగిరి,శివ రామకృష్ణ, రామకృష్ణ, శంకర్, లక్ష్మి నారాయణ, అశోక్, రామరాజు, శాంతికుమారు, సుధీర్, ధన్వంతరి, కవిత, లావణ్య, సుకన్య, లత, ధనలక్ష్మి , నరసమ్మ పాల్గొన్నారు.

# విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

**అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో వక్తల పిలుపు**

అక్షర విజేత నర్సంపేట/ నర్సంపేట

పట్టణంలో భారీ ప్రదర్శన తీసిన అరుణోదయ కళాకారులు సామ్రాజ్యవాద ,పెట్టుబడి దారి ,భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ సంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని, కౌన్సిల్ లో జరిగిన బహిరంగ సభలో వక్తలు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని రాయల రమేష్ నగర్ లో సిటిజన్ క్లబ్ లో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సంఘ అధ్యక్షులు పి వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే గోవర్ధన్ అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి జాలన్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీష్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రముఖ కవి రచయిత యోచన పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి అనురాధ అరుణోదయ నాయకులు తారాచంద్ శ్రీశైలం టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు , మహమ్మద్ అలీ, న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లపెల్లి ప్రణయ్ మాదిగ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు సామ్రాతి మల్లేశం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పిడిఎస్యు నాయకులు గుర్రం అజయ్ లు ప్రసంగించారు.విప్లవ సాంస్కృతిక ఉద్యమం కొరకు పోరాడి అమరులైన అందరికీ జోహార్లు



తెలిపారు.దేశంలో పెరుగుతున్న హిందూ బ్రాహ్మణీయ ఫాసిస్టు భూస్వామ్య సంస్కృతి హెచ్చరిల్లుతోందని దీనికి ప్రత్యామ్నాయంగా శ్రామిక వర్గ సంస్కృతి సాహిత్యం కళలు సాంస్కృతిక ఉద్యమాలు నిర్మాణం చేయడమే మన ముందున్న కర్తవ్యం అని వక్తలు అభిప్రాయపడ్డారు.గాయకులు ఆలపించిన విప్లవ గీతాలు నృత్యాలు సబికులను ఆకట్టుకున్నాయి. సభకు ముందుగా నర్సంపేట బస్టాండు సెంటర్ నుండి అంగడి సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మంది అరుణోదయ కళాకారులు గొంగడి లు వేసుకొని డప్పు వాయిద్యాలతో కోలాటాలు వేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు ఇంకా ఈ కార్యక్రమంలో, గంగుల దయాకర్ రాచర్ల బాలరాజు గట్టి కృష్ణ తిరుపతి పాణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వెంటనే అమలు చేయాలి

### -మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి



**అక్షర విజేత షాబాద్**

షాబాద్ మండల కేంద్రంలోరైతు భరోసా వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేవెళ్ల, షాబాద్ మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా... ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కేసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన ఎట్లుండే ఒక్కసారి ఆలోచించండి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్ది రైతులకు కష్టమే లేకుండా రైతు లకు ఎలాంటి కష్టం లేకుండా సహాయం అందించేవారు తెలంగాణ రాష్ట్రంలో వచ్చింది రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాద్లో ఏం చేస్తుర్రు అశోక్ నగర్ లో నిరుద్యోగులు మంచిగా ఫ్యాన్ కింద కూర్చుంటూ ఇంటికాడ కరెంట్ లేక కష్టాలు పడుతున్నారు ఆఖరికి తెలంగాణ రాష్ట్ర మొత్తం ఈ 10 నెలల కాంగ్రెస్ పార్టీ పరిపాల తెలంగాణ రాష్ట్రమంతా ఆగమైందని చెప్తున్నారు ఆదివారం దేశంలోనే రైతులకి ప్రతి పంటకు రైతుబంధు ఇస్తుండే కేసీఆర్ వర్షం పడగానే మన అకౌంట్లో పైసలు పడుతుండే.. రైతు బీమా పథకం కూడా ఆరోజు మనకు వస్తుంటే ఆదివారం రుణమాఫీ కతం పెట్టిండు రైతుబంధు పెట్టిండు ఆఖరికి రైతులు రుణమాఫీ 5000 ఈయనకే దిక్కులేదు నువ్వు చెప్పిన రైతుబంధు రుణమాఫీ ఒక్క రూపాయి కూడ జమగాలేదు.

## చనిపోయిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికీ అండగా నిలిచిన టీ.జీ. డబ్ల్యూ.డబ్ల్యూ.సి రాష్ట్ర ఇన్చార్జి ఎరుకల రాజుగౌడ్



**అక్షర విజేత మామడ:**

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ సంద సుదర్శన్, రాష్ట్ర నాయకులు హాసన్, ఎరుకల రమేష్ గౌడ్ దుమాళ్ళ ఎల్లయ్య జంగా తిరుపతి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుడు అయినటువంటి అల్లకొండా ప్రవీణ్ గౌడ్ అనే వ్యక్తి నిర్మల్ జిల్లా దిమ్మదుర్తి గ్రామవాసి గత కొన్ని సంవత్సరాలుగా దుబాయ్ అబుదాభి లోనీ ఒక కంపెనీలో కుటుంబ పోషణకై హెల్పర్ గా పనిచేస్తు ఉండేవాడు అతను సెలవు దినములో వారి గ్రామముకి రావడం జరిగింది. బాధితుడు ప్రవీణ్ 27-05-2024 రోజున నిర్మల్ వెళ్లి అక్కడి నుండి తమ గ్రామానికీ తిరుగు ప్రయాణమైవస్తున్నపుడు ప్రమాదవశాత్తు కారు మరియు బైక్ రెండు డీ కొట్టుకోవడముతో ఆ రోడ్డు ప్రమాదంలో ప్రవీణ్ అక్కడికక్కడే మరణించడం జరిగింది. దీనికి సంబంధించి తనకు అందాల్సిన పారితోషికం కోసం అతను పనిచేసిన కంపెనీలో డెత్ సర్టిఫికెట్ తో పాటు ఆతనికి సంబంధించిన డాక్యుమెంటేషన్ పేపర్లన్నీ వారి మేనేజ్మెంట్ కు అందజేయడం జరిగింది. కానీ వారు కాస్తా ఆలస్యం చేయడంతో ఇట్టి విషయమై టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సీ రాష్ట్ర ఇన్చార్జి ఎరుకల రాజుగౌడ్ శ్రద్ధ తీసుకొని మృతుడి తల్లి తండ్రులకి ఎలాగైనా వారికి అందే పారితోషికాన్ని అందేలా చేయ్యాలి అనే దృఢ సంకల్పంతో ఇండియన్ ఎంబసీ అబుదాబి వారితో మాట్లాడి దానికీ సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ పేపర్స్ అన్నీ పూర్తిచేసి సమర్పించగా ఎంబసీ వారు మృతుడి కంపెనీ మేనేజ్మెంట్ తో మాట్లాడి అట్టి సంబధిత సమాచారాన్ని ఎరుకల రాజుగౌడ్ కు అందజేయడం జరిగింది. దానికీ అనుగుణంగా వారి కంపెనీ మేనేజ్మెంట్ కు మరియు ఎంబసి కి ఒక వారధి లాగా ఉంటూ ఎప్పటికప్పుడు తగిన సమాచారం ఇస్తూ బాధితుని కుటుంబానికి అందే పారితోషికాన్ని అందేలా చేయడం జరిగింది. అట్టి డబ్బులూ ఒక లక్ష యెనిమిది వేల తొమ్మిది వందల ఇరవై అయిదు రూపాయలు ఆదివారం రోజు వారి గ్రామ పెద్దలు అయినటువంటి పొన్నం. సురేందర్ గౌడ్ అల్లేపు. శ్రీనివాస్,అల్లకొండ. రత్నగౌడ్, అల్లకొండ. సుధాకర్ గౌడ్ పొన్నం. మహేంధర్ గౌడ్,బావు. మహేష్ గౌడ్ మేర. మహేందర్, పుల్ల.నరేష్ గౌడ్, రెవెల్లి. రాజు గౌడ్ చేతుల మీదుగా మృతుడి తల్లి లక్ష్మీకి అందజేయడం జరిగింది ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటున్న వారిని గ్రామస్తులతో పాటూ చరవాణిలో ఎంఎల్ఏ వెద్మ బొజ్జు పటేల్ ఎరుకల రాజుగౌడ్ ను మరియు వారి సంస్థ సేవాలని కొనియాడారు.

## దన్వాడలో ప్రీమియర్ లీగ్

# సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్

### - విజేత ఆర్ జే కింగ్ టీమ్



**అక్షర విజేత నారాయణపేట /దన్వాడ**

ధన్వాడ మండల కేంద్రంలో ధన్వాడ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ లో ఆర్ జే కింగ్ టీమ్ విజయం సాధించింది

# రైతు భరోసా ఉన్నట్లా..? లేనట్లా..

### - మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**అక్షరవిజేత... మక్తల్**

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇచ్చే రైతుబంధు 10 వేలు రైతులకు ఏమాత్రం సరిపోవడం లేదని..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా కింద 15 వేలు ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి.. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని మాయమాటలు రైతుల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని, అదేవిధంగా రైతు భరోసా ఉన్నట్లా..? లేనట్లా..? ఏదో విషయాన్ని రైతులకు తెలియజేయాల్సిన అవసరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందని మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బీఅర్ ఏస్ పార్టీ మక్తల్ మండల్ టౌన్ అధ్యక్షులు చిన్న హనుమంతు నేర్పుత్వంలో మక్తల్ మండల కేంద్రంలో నిరసన చేపట్టి, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్ రాజుల ఆసి రెడ్డి రాజేష్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల ఎంపిటిసి సర్పంచులు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలతో 420 హామీలను ఇచ్చి ప్రజలను, రైతు భరోసా..రైతు రుణమాఫీ పేరుతో రైతులను, రెండు లక్షల ఉద్యోగాల పేరుతో విద్యార్థులను,యువకులను మభ్యపెట్టి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీరందరిని నిట్టనిలువునా



మోసం చేసిందన్నారు. రైతు భరోసా నిధులను వెంటనే రైతుల అకౌంట్లో వేయాలని, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ 2500 ఇప్పటి వరకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని కేసీఆర్ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే..కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాటిని అమలు చేయకపోగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లో వేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాజుల ఆశి రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్ రాజేష్ గౌడ్ శ్రీనివాస్ గుప్త మానూర్ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి మక్తల్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి కౌన్సిలర్ అన్వర్ రాములు మరియు వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఖల సరస్సు అడవి ప్రాంతాన్ని పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**అక్షర విజేత నర్సంపేట/**

పాకాల సరస్సు తోపాటు ప్రవహించే నీరు చుట్టూ ఉన్న అడవిని టూరిస్ట్ ప్రాంతంగా అభివృద్ధి చేస్తాదేశంలోనే అత్యంత ప్రకృతి సిద్ధమైన టూరిజం పార్క్ గా పాకాల.డిపిఆర్ కై ఏజెన్సీ తో కలిసి పాకాల చెరువు అడవి ప్రాంతాన్ని పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతినర్సంపేట పట్టణానికి అతి సమీపంలో ఉన్న పాకాల సరస్సు ప్రకృతి సిద్ధమైన అడవి ప్రాంతాన్ని దేశంలోని అత్యున్నతమైన పర్యాటక కేంద్రం గా అభివృద్ధి చేయడానికి ఏజెన్సీ తో కలిసి పాకాల అడవి ప్రాంతంలో పర్యటించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి.నర్సంపేట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకతీయుల కాలంనాటి పాకాల సరస్సు అటవీ ప్రాంతాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అంతర్జాతీయ పర్యాటక అభివృద్ధి డి పి ఆర్ ఏజెన్సీ బృందం తో కలిసి పర్యటించారు. అనంతరం నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితం నిర్మించిన పాకాల సరస్సు దేశంలోనే అత్యంత ప్రకృతి సిద్ధమైన సరస్సుగా ప్రసిద్ధిగాంచిందని పాకల అడవి ప్రాంతం నేషనల్ బొటానికల్ గార్డెన్ గా ప్రసిద్ధి చెందిందని ఈ ప్రాంతంలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడానికి, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు 180 కిలోమీటర్ల దూరంలో వరంగల్ జిల్లా కేంద్రానికి 45 కిలోమీటర్ల దూరంలో నర్సంపేట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉందని ఇంత ప్రకృతి సిద్ధమైన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంతో పాటు దేశ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణ అందించడానికి పూర్తి ప్రకృతి సిద్ధమైన జాతీయ పర్యాటక



కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని ఈరోజు అంతర్జాతీయ పర్యాటక కేంద్రాల రూపకల్పన చేయడానికి డీ పీ ఆర్ ఏజెన్సీ బృందాన్ని తీసుకొని రావడం జరిగిందని ఇది అత్యంత తక్కువ సమయంలో పూర్తి చేయడంతో పాటు గుండం చెరువు వద్ద ఉన్న శివాలయం అభివృద్ధి, గుండం సరస్సు పార్కు వ్యూ పాయింట్, జంతు ప్రదర్శనశాల వంటివి ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మారుస్తా క్లబ్లో రాజకీయాలకు తావులేదు ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డబల్ షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

పబ్లిక్ క్లబ్ లో ఎస్ఎస్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహదపడతాయని పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మార్చి అభివృద్ధికి సహకరిస్తానని పబ్లిక్ క్లబ్ లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని క్లబ్బును ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,పూర్వ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి నూకల సుదర్శన్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరెని శ్రీనివాస్, పబ్లిక్ క్లబ్ ఈసీ సభ్యులు పోలేబొయిన నర్సయ్య యాదవ్, గవ్వా కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం జీఎస్ఆర్

**- బిరూ.806 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**

**అక్షరవిజేత,చిట్యాల :**

గ్రామాలు అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో రూ. 8 కోట్ల 6 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ముందుగా గణపురం మండలం ధర్మారావుపేట గ్రామం నుండి అప్పయ్యపల్లి వరకు(వయా నగరంపల్లి) రూ.400 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులకు రూ. 25 లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల ఇరిగేషన్ శాఖలో ఏఈఈ గా ఉద్యోగం పొందిన ఇదే గ్రామానికి చెందిన కాంతాల రాజశేఖర్ రెడ్డి, డిఎస్సి -2024 లో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం పొందిన పెంచాల మౌనిక - రమేష్ లను ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం చిట్యాల మండలం ఆర్ అండ్ బి రోడ్డు నుండి బావుసింగ్ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.106 లక్షలతో శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, బావుసింగ్ పల్లి గ్రామం నుండి ముచినిపర్తి వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులకు రూ. 150 లక్షలతో శంకుస్థాపన చేశారు. చివరగా ఆర్ అండ్ బీ రోడ్డు నుండి జూకల్ గ్రామము వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ. 125 లక్షలతో శంకుస్థాపన చేశారు. సదరు గుత్తేదారు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అనంతరం చిట్యాల మండలం బావుసింగ్ పల్లి గ్రామంలో



పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గుంటుకు స్వప్న డీఎస్సీ - 2024 ఎస్జీటీ టీచర్ గా ఎంపిక అయ్యారు. కాగా, బావుసింగ్ పల్లి గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్వప్న కు శాలువా కప్పి, స్వీటు తినిపించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కు టీచర్ స్వప్న కూడా శాలువా కప్పి పూల బొకేను అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని, పిల్లలకు విలువలతో కూడిన విద్య అందించి మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్ స్వప్న కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి. మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కిరాల మధు వంశీకృష్ణ. మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి . వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్. ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. యూత్ అధ్యక్షుడు అల్లకోండ కుమార్. నాయకులు దబ్బేట అనిల్. గంగాధరి రవీందర్. ఏకు రవి. చిలుముల మొగిలి. సూర నరేందర్. పాల్గొన్నారు.


# పోలీసు ఫ్లాగ్ డే కార్యక్రమం

**- అక్టోబర్ 21, పోలీస్ పరేడ్ గ్రౌండ్, ఇందిరమ్మ కాలనీ,**

**- పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ కోరారు.**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు గణ నివాళ్ళు ఘటించనున్నారు. జిల్లా పోలీసు ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యుల సమక్షంలో వారి చిత్రపటాలకు నివాళి ఘటిస్తారు.




కార్యక్రమాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నుండి అక్టోబర్ 31 వ తేదీవరకు పోలీసు సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసు అమరవీరుల త్యాగాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఉత్సాహవంతులైన వారికి ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ పోటీలు ఉంటాయి. అమరులకు స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తారు. పోలీసు విధులు గురించి పోలీస్ ఓపెన్ హౌస్ ద్వారా వివరిస్తారు. కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ కోరారు.

# ఎద్దు ఏడ్చిన ఏ వుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు

**- నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది**

**అక్షర విజేత నర్సంపేట/**

రైతు భరోసా పై తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూవానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే.వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఆగ్రహం.కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు .అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు.



రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు... మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టీ యూ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు,బి ఆర్ ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మ ప్రసాద్ గందె రజిత చంద్రమౌళి, మార్కెట్ మాజీ డైరెక్టర్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు గ్రంథాలయ మాజీ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి పట్టణ ప్రచార కార్యదర్శి మేడిద శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, సీనియర్ నాయకులు అప్పాల సుదర్శన్ తోట సుదర్శన్ వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి,నాయిని వేణు పెరమండ్ల రవి సంపంగి సాలయ్య బాబు దొంగల సురేష్ రచ్చ రఘు,వాసం సాంబయ్య ఆబోతు రాజు హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరు స్వామి చుక్క అనీల్ మంద ప్రసాద్ మద్దెల సాంబయ్య పోతరాజు బాబు దొమ్మటి సంతోష్,తాబేటి రాజేందర్,వీరన్న,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను ఊరేగించారు

**అక్షరవిజేత,కంగ్టి :**

బీఆర్ఎస్ నాయకులు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను ఊరేగించారు. ఈ క్రమంలో, నేతాజీ కూడలికి చేరుకున్న వారు దిష్టిబొమ్మను అక్కడ దహనం చేశారు. ఈ చర్య ప్రభుత్వం పట్ల ఉన్న తీవ్ర వ్యతిరేకతకు ప్రతీకగా నిలిచింది. దీని ద్వారా ప్రభుత్వం తమ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, లేదంటే మరింత తీవ్రంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్ కేటీఆర్ , నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ర్యాలీ గా కంగ్టి ఎమ్మార్వో కార్యాలయం వెళ్లి స్థానిక సుభాష్ చంద్రబోస్ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ 420 హామీలతో గద్దెనెక్కిన నేడు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో గద్దె దిగటం ఖాయమన్నారు. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి 15,000/- వేల రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ పెన్షన్ నెలకు 4,000/- వేల రూపాయిలు,వికలాంగులకు 6,000/- వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలు తులం బంగారం, నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు.

